www.vijayamdaily.com

# విజయమ్

తెలుగు దినపత్రిక ⟵⟶ అక్షర సమరానికి నాంది

పేజీలు : 08

ఆదివారం / జూన్ 04 / 2023

https://vijayamdaily.com

### అత్యంత క్లిష్ట సమయం.. ప్రపంచం వణుకుతున్న సందర్భం.. మీడియా మొత్తం భయపడుతున్న తరుణం..

ఆ సమయంలో ఎంతో ధైర్యం చేసి తెలంగాణ అవిర్భవం సందర్భంగా జూన్ 2, 2021 సంవత్సరంన 'విజయం' తెలుగు దినపత్రికను స్థాపించాను.. జూన్ 5న ప్రింటింగ్ ప్రారంభించాము.. పత్రిక నడపలేవని. ఎంతో మంది భయపెట్టారు.. ఎంతో మంది హేళన చేశారు.. ఎంతో మంది కించపరిచారు.. పత్రిక నడపలేవు, నీ వల్ల కాదని అన్నారు.. అయినప్పటికి ధైర్యంతో ముందుకు అడుగువేశాను.. 'జనం కోసం జర్నలిజం' అనే ట్యాగ్ లైన్ తో 'విజయం' తెలుగు దినపత్రికను స్థాపించడం జరిగింది.. నేటికి 2 ఏళ్లు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. రెండేళ్ల ఈ సమయం చాలా గడ్డు సమయం.. కరోనా తీవ్ర జఠిలమైన సమయమైనప్పటికి ధైర్యంతో, సాహసం చేసి పత్రికను నడిపిస్తూ ముందుకు వెళ్తున్నాము.. రాజకీయాలకు సంబంధం లేకుండా.. ఏ పార్టీకి అనుకూలం కాకుండా.. ప్రజలందరు మాకు సమానమే అంటూ..ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం.. ప్రజా సమస్యలను ప్రభుత్వాధికారులకు చేరవేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిజమైన 'ఫోర్త్ ఎస్టేట్' అనే పధానికి అర్థం వచ్చే విధంగా అనేక అద్భుత కథనాలను ప్రచురుతం చేస్తూ పాఠకులకు, ప్రజలకు అందించి మెప్పించడం జరిగింది.. తాజా వార్తలను, తాజా రాజకీయ పరిస్థితులను నిశ్వార్థంగా ప్రజలకు అందించి, అభినందనలు అందుకున్నందుకు సంతోషంగా ఉంది.. ఎన్నో ఒడుదుడుకులు.. ఎన్నో కష్టాలు.. ఎన్నో నష్టాల నడుమ విజయం పత్రికను ముందుకు తీసుకెళుతున్నాము.. ఇన్నేళ్లపాటు ప్రజలందరు, పాఠకులందరు మా పత్రికను ఆశీర్వదించారు.. మరింతగా ముందుకు నడిపించారు..ఇక ముందు కూడా మరింత మంది మా పత్రికను, పత్రికలో పనిచేసే ప్రతి జర్నలిస్టులను ఆశీర్వదిస్తారని 'నమ్ముతున్నాము.. మా లక్ష్యం నిశ్వార్థమైన జర్నలిజం'.. 'మా ధ్యేయం.. జనం కోసం నిజం రాయడమే.. అదే మా జర్నలిజం'.. 'మా తత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా జర్నలిజం'.. 'మా నైజం విలువలతో కూడిన జర్నలిజం'.. భయపడి జర్నలిజం చేయం.. భయపెట్టే వార్తలు రాయం.. సమసమాజ నిర్మాణం కోసం మా విజయం పత్రిక ముందుకు సాగుతుంది.. ఆ విధంగానే వార్తలను ప్రచురితం చేస్తుంది.. అదే మా లక్ష్యం.. మా లక్ష్యానికి మీ సపోర్టు కావాలి.. సమానత్వ జర్నలిజానికి మీ సంపూర్ణ మద్దతు కావాలి.. పత్రిక నడవాలంటే కావాల్సింది అడ్వటేజ్ మెంట్(యాడ్స్).. ఆ యాడ్స్ విషయంలో మా పత్రికకు అడ్వటేజ్ మెంట్ అందించి ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మా బలం..మా బలగం మీరే.. మరోసారి మీ అందరికి 'విజయం' తెలుగు దినపత్రిక రెండవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. రెండవ వార్షికోత్సవం సందర్భంగా విజయం పేరును విజయమ్ గా మారుస్తున్నాము.. అందుకు పాఠకులందరు సహకరించాలని మనవి..

మీ..
చైర్మన్ అండ్ ఎడిటర్




# నన్నేం పీకలేరు..?

- చక్రం తిప్పుడు కాదు.. కారు చక్రాలకు కొట్టుకపోతరు
- ఐదేళ్లు పనిచేసే తట్టెడు మట్టిపోసిండ్రా
- మంత్రి పువ్వాడ 'నాటు' వ్యాఖ్యలు
- నేను మంత్రి అయితే మీరు మంత్రే
- గ్రామాల్లో మీరే కథానాయకులు
- తహసీల్దార్, పోలీసులు మిమ్మల్ని చూస్తే భయపడతరు
- ఐదు నెలలు అప్రమత్తంగా ఉండండి
- కార్యకర్తలకు పిలుపునిచ్చిన మంత్రి పువ్వాడ

➤ వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాజకీయాల్లో కొత్తపిచ్చోళ్లు, సీఎం కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని బాగా సంపాధించినోళ్లు నన్ను గేటు దాటనీయనంటున్నడు.. గిరిజన బిడ్డలున్నంతకాలం నువ్వేమి పీకేదేమి లేదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రఘునాథపాలెం మండలంలోని ఈర్లపూడి గ్రామంలో జరిగిన రైతు విజయోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన



### రైతుల హామీలను తుంగలో

# తొక్కిందేవరు..?

- రూ.లక్ష రుణమాఫీ ఎటుపోయింది..?
- ఉచిత ఎరువులేక్కడ..?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్

➤ వివరాలు 03లో..

(చింతకాని/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి రైతుల ఆశలను నీటిపాలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఏం సాధించారని రైతు విజయోత్సవాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రశ్నించారు. టీపీసీసీ, సీఎల్పీ పిలుపు మేరకు చింతకాని మండలం లోని పాతర్లపాడు గ్రామంలో చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వేరావు ఆధ్వర్యంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు మరియు రైతులతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ఈరోజు రైతు వేదికల వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమం, మీరు రైతులకు ఇచ్చిన హామీలను తుంగలోత్రొక్కి



## రైతు పక్షపాతి

# సీఎం కేసీఆర్

ఖమ్మంప్రతినిధి, జూన్ 3(విజయం న్యూస్):

రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రైతు దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం రైతు వేదిక, ఈర్లపూడి క్లస్టర్ రాక్యా తాండాలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతాంగానికి సమావేశాలకు, సాగు కొత్త మెళకువలు, పంట మార్పిడి తడితరాలపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కార్యక్రమాల నిర్వహణకు రైతు వేదికలు ఎంతో ఉపయోగపడు తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉండగా, జిల్లాలో 129 రైతు వేదికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతుల మోముపై చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రైతుబంధు క్రింద రాష్ట్రంలో 65 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.

- రైతుల సంక్షమేమే ప్రభుత్వ లక్ష్యం
- రైతు బంధు, రైతు బీమా దేశానికే అదర్శనమైన పథకాలు
- రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు నిర్మాణం చేశాం
- దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం రూ.228 కోట్లు అందించాం
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రఘునాథపాలెంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

➤ వివరాలు 02లో..

# రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి..**

రైతు భీమా పదిరోజుల్లో జమ అవుతున్నట్లు ఆయన తెలిపారు. 30 వేల కోట్ల ఖర్చుతో విద్యుత్ వ్యవస్థ ప్రక్షాళన చేసి, విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు 19 లక్షల బోర్లు ఉండగా, ఇప్పుడు 30 లక్షలకు చేరాయన్నారు. మిషన్ కాకతీయ తో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మొక్కజొన్నను కనీస మద్దతు ధరతో కొని, రైతులకు అండగా నిలబడినట్లు ఆయన తెలిపారు. మార్చిలో అకాల వర్షాలు, వడగండ్లకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి పది వేలు పంట నష్టం క్రింద మంజూరు చేయగా, రాష్ట్రం లో 228 కోట్లు, ఖమ్మం జిల్లాలో 23 కోట్లు విడుదల కాగా, రైతు దినోత్సవం శనివారం రోజునుండే పంపిణీ చేపట్టినట్లు ఆయన అన్నారు. వ్యవసాయం దండుగా నుండి వ్యవసాయం పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకొందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, 10 సంవత్సరాల్లో రాష్ట్రం కానీ వినీ ఎరగని ప్రగతి సాధించిందన్నారు. వేసవి కాలం వస్తే, త్రాగునీరు, సాగునీరు, కరంట్ కోతలతో నానా ఇబ్బందులు పడేవారమని, ఏ రాష్ట్రంలో లేని మార్పు మన రాష్ట్రం కొద్ది కాలంలోనే సాధించిందని ఎంపీ అన్నారు. దేశంలో ఎక్కడా రైతు వేదికలు లేవని, ఏ పంట, ఏ కాలంలో వేయాలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, పంట కొనుగోలు, ఉచిత విద్యుత్ ఎక్కడా లేవని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రైతును రాజు చేసి, వ్యవసాయాన్ని పండుగలా రాష్ట్ర ప్రభుత్వం మార్చిందని అన్నారు. రాష్ట్రంలో 2601రైతు వేదికలు ఉండగా, జిల్లాలో 129 రైతు వేదికలు ఉన్నట్లు, ఇందులో సాగు, మార్కెటింగ్, మెళకువలపై చర్చ జరుగుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ముందస్తు సాగు చేయాలని, లేనిచో అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టం వాటిల్లుతుందని, రోహిణి కార్తె లోపల సాగు చేయాలని, మంచి దిగుబడి వస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించి రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, క్లస్టర్ పరిధిలోని గ్రామాల సర్పంచులు, పిఏసీఎస్ డైరెక్టర్లు, ఆత్మ, రైతుబంధు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నన్నేం పీకలేరు..

**మొదటి పేజీ తరువాయి..**

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై మండిపడ్డారు. నేనంటే ఏంటో గిరిజన బిడ్డలందరికి తెలుసని, నేను చేసే అభివద్ధి గిరిజన బిడ్డలు, ప్రజలు రెండు కండ్ల తో చూస్తున్నారని అన్నారు. కొత్త బిచ్చగాళ్లు రాజకీయాలంటే ఏదో ఊహించుకుని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. నన్ను అసెంబ్లీ గేటు దాటనీవ్వని అంటున్నారని, కానీ ప్రజలు, గిరిజనుల అండ ఉన్నంత కాలం నన్నేమి పీకలేరని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ను గద్దె దించడం మీ వల్ల అవుతుందా..? అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఉన్న వద్ద చక్రం తిప్పతామని అంటున్నరని, గిరిజన బిడ్డలు అమ్ముడు పోవడానికి సిద్దంగా లేరని, డబ్బుల మూటతో వచ్చినంత మాత్రానా అయిపోతుందని అనుకుంటున్నారా..? అజయ్ అన్నా ఇలాంటివి చాలా చూశానని అన్నారు. కచ్చితంగా గిరిజన బిడ్డలు నడిపే కారు చక్రాల కింద నలిమేస్తారని అన్నారు. గతంలో ఐదేళ్లు పనిచేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు తట్టేడు మట్టి పోసింద్రా అని ప్రశ్నించారు. గ్రామాల్లో కార్యకర్తలందరు సైనికుల్లా, కథానాయకులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో అజయ్ అన్నకు అండదండలుగా ఉండలన్నారు. అజయ్ అన్న మంత్రిగా ఉంటే మీరు కూడా ప్రతి ఒక్కరు మంత్రేనని, గ్రామాల్లో మీకు మీరే మంత్రులని అన్నారు. మంత్రి అజయ్ గ్రామాల్లో ప్రజలందర్ని పేరు పెట్టి పిలుస్తాడని, తద్వారా మిమ్మల్ని చూస్తే పోలీసులకు, తహసీల్దార్, ఎంపీడీవోలకు భయమేస్తుందన్నారు. అజయ్ అన్న మనుషులంటూ తహసీల్దార్, పోలీసులు భయపడి మీకు పనులు చేస్తారని అన్నారు. మిమ్మల్ని చూస్తే, మీ జోలికి రావాలంటే పోలీసులు, తహసీల్దార్ లు ఉ... పోసుకుంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీకున్న ఈ గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు మీరందరు కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మీరంత ఈ ఐదునేలల కాలం వరకు సైనికుల్లా ఉండాలని, కథనాయకులుగా మారి అప్రమత్తంగా ఉండాలని, శత్రువులేవరైనా సరే తుత్తునీయులను చేసి గులాబీ జెండాను రేపరేపలాడేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మీకు అజయ్ అన్న ఉన్నాడని, అర్ధరాత్రైనా, ఏ పూట వచ్చిన మీకు కావాల్సిన పనులు చేసేందుకు నేను సిద్దంగా ఉన్నానని అన్నారు. 9ఏళ్లు ఎలా పనిచేశానో..? రాబోయే రోజుల్లో కూడా అదే తరహాలో పనిచేస్తానని హామినిచ్చారు. సేవలాల్ మహారాజ్ గుడి కావాలని అడుగుతున్నారని, గుడి కట్టిస్తానని హామినిచ్చారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టానని, అజయ్ అన్న మాటమార్చుడు ఉండదన్నారు. అజయ్ అన్న మీకు అందుబాటులో ఉంటాడని, ఈ ఐదు నెలల పాటు రాజకీయాలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఎవరైతే పరిపాలన పట్ల అబద్దాలు మాట్లాడితే వారి నాలుక కోచే విధంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఏం చేయలేదో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. అన్ని రకాలుగా డెవలఫ్ మెంట్ చేశానని, రఘునాథపాలెం మండలాన్ని రోల్ మోడల్గా చూపిస్తానని హామినిచ్చారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, పువ్వాడ ముచ్చటగా మూడోవ సారి గెలవాలని, అందుకు మీరు కథానాయకులుగా మారి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మైనారిటీలకు 12% రిజర్వేషన్ కల్పించాలి

**ఖమ్మం నగరం లో భారీ బైక్ ర్యాలీ**

**డీఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా మైనార్టీ అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమద్ జావిద్**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నియోజకవర్గం తుమ్మల గడ్డ మసీదు వద్ద నుంచి ఈరోజు ఖమ్మం నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్బాస్ బెగ్ ఆధ్వర్యంలో ఈరోజు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం నగర అధ్యక్షుడు పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలును నిలిపివేసిందన్నారు. మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ పదేళ్లలో రూ.1200 కోట్లు ఖర్చు చేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో మైనారిటీ సంక్షేమానికి రూ.12 వేల కోట్లు కేటాయించిందని ఇఫ్తార్ పార్టీలో కేసీఆర్ పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్ పరంగా మైనారిటీలకు నిధుల కేటాయింపును సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడ్జెట్ రూ.85,000 కోట్లు. నేడు రాష్ట్ర బడ్జెట్ రూ.2.56 లక్షల కోట్లకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి బడ్జెట్ రూ.5.56 లక్షల కోట్లు. తెలంగాణ జనాభాలో మైనార్టీలు 14 శాతం ఉన్నారని, అయితే బడ్జెట్లో కేవలం రూ.2,200 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. మైనారిటీ సంక్షేమంపై కేసీఆర్ నిజంగా సీరియస్గా ఉంటే మొత్తం బడ్జెట్ లో 14 శాతం మైనార్టీ సంక్షేమానికి కేటాయించి ఉండాల్సింది. ఇఫ్తార్లో ముస్లింల చెవులు రిక్కించే ప్రయత్నం చేసి జాతీయ రాజకీయాల్లో పాలు పంచుకోవాలన్న అజెండాను ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు కల్పిస్తున్న 4శాతం రిజర్వేషన్లను 3శాతానికి కుదించినా నేటికీ అధికారికంగా స్పష్టత రాలేదన్నారు. మైనార్టీల విద్య, ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలను కొనసాగించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు మ్మిదేళ్లుగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాల అమలు నిలిచిపోయింది. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయడం వల్ల చాలా మైనారిటీ కాలేజీలు మూతపడ్డాయి. మహ్మద్ జావేద్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో ముస్లింలు విద్యాపరంగా, ఆర్థికంగా పెద్దఎత్తున నష్టపోయారని, ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. ఇస్లామిక్ సెంటర్ కు నేటికీ భూమి కేటాయించలేదన్నారు. అజ్మీర్లో రుబాత్ నిర్మాణం, దర్గా జహంగీర్ పిరాన్ అభివృద్ధి హామీలు నెరవేరలేదు. కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీ లకు 12% శాతం రిజర్వేషన్ కల్పించాలి అని కోరుతూ ఖమ్మం నగరం లో భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఖమ్మం నూతన్ కాలెక్టరెట్ వరకు ర్యాలీ ద్వారా వెళ్లారు అనంతరం డిర్ఓకి వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో నగర సేవా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమూద్, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ బిహెచ్ రబ్బాని, సీనియర్ నాయకులు ముజాహిద్, వసీం, ఇబ్రహీం, జానీ, జాఫర్, బుడన్, రియాజ్, మునీర్, సర్దార్, కార్పొరేటర్లు మళ్లీ వెంకటేశ్వర్లు, పలువైన చంద్రం తదితరులు పాల్గొన్నారు.



# పుడమి సినిమా పోస్టర్ను ఆవిష్కరించిన పొంగులేటి

**(ఖమ్మం-విజయం న్యూస్):**

కౌలు రైతుల నిజ జీవితంలో జరిగే పలు సంఘటనలను ఉదహరిస్తూ ఆర్. వి. రెడ్డి బ్యానర్లో నంద్యాల సాయి కళ్యాణ్ దర్శకత్వం వహించిన చిత్రం పుడమి. కాగా ఇందుకు సంబంధించిన సినిమా పోస్టర్ ను చిత్ర యూనిట్ సభ్యుల సమక్షంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ సినిమాను సినీ ప్రేక్షకులు, అభిమానులు ఆదరించాలని ఈ సందర్భంగా పొంగులేటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ బాధ్యులు నంద్యాల సాయి కళ్యాణ్, చింతమళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## ఖమ్మం రూరల్లో పొంగులేటి పర్యటన


ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రెడ్డిపల్లి, పల్లెగూడెం తదితర గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దికిశోర్ రెడ్డి, సూదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గునగంటి రమేష్ తదితరులు ఉన్నారు.



## చింతకాని మండలంలో

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చింతకాని మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కిష్టాపురం, రామకృష్ణాపురం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాలలో జరిగిన పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ కోట రాంబాబు, కన్నెబోయిన సీతారామయ్య, కిలారు మనోహర్, ఎల్. హనుమంతరావు, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, గుడిపాటి ఆనందరావు, కోలేటి సూర్యప్రకాష్ రావు, వలమల నాగేశ్వరరావు, కన్నెబోయిన కుటుంబరావు, రవీందర్ రెడ్డి, శెట్టి మోహన్ రావు, పిన్నెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



**బీఆర్ఎస్ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి**

**100 ట్రాక్టర్లతో తల్లాడలో భారీ ర్యాలీ**

**తల్లాడ జూన్ 3 (విజయం న్యూస్)**

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించాలని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని తల్లాడలో ఘనంగా నిర్వహించారు. తల్లాడ, మల్లారం, మంగాపురం, రెడ్డిగూడెం, నారాయణపురం గ్రామాల నుంచి సుమారు 100 ట్రాక్టర్లతో బయలుదేరిన ర్యాలీని వీరమోహన్ రెడ్డి, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండీ. తాజుద్దీన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. రైతులు గతంలో ఆత్మహత్యలకు పాల్పడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా రైతు ధీమాగా బ్రతికే అవకాశం ఉందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం రైతు వేదిక వద్దకు ర్యాలీ చేరుకొని అక్కడ సంహపక్టి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఆర్డీవో సూర్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, తహసీల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎస్సై సురేష్, ఈవో ఉమా, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జివిఆర్), జోనల్ చైర్మెన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఏఈవో గురుమూర్తి, వార్డ్ మెంబర్ తేల్లూరి రఘు, భారీగా రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ప్రారంభం

**త్వరగా పనులు పూర్తి చేయండి**

**భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 3(విజయం న్యూస్):**



రఘునాధపాలెం మండల తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి శనివారం పరిశీలించారు. రూ.50 లక్షలతో పోలీస్ స్టేషన్ , రూ.50 లక్షలతో నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చినట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంబరాలు జరుకునే విధంగా 10వ తేదీన జరుపతలపెట్టిన సుపరిపాలన దినోత్సవంలోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించుకుని ఇక్కడి నుండే సేవలు అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఆయా సేవలు పొందడానికి వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా, చెట్లు, టాయిలెట్స్, త్రాగు నీరు, పార్కింగ్, వేచిఉండే గదిలో ఫ్యాన్స్ ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏసీపీ రామోజీ రమేష్, పీఆర్ డిఇ శ్రీనివాసరావు, తహశీల్దార్ నర్సింహారావు, జడ్పీటిసి ప్రియాంక, ఏఇ ఆదిత్య రాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్‌లో బెస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**ఖమ్మం జూన్,03(విజయం న్యూస్):**

ఇటీ వల వెల్లడించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 559 ర్యాంకు సాధించిన ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన ఇనుకొండ ఈశ్వర సత్యసాయి దుర్గ మనోజ్ వారి తల్లిదండ్రులతో కలిసి శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను కలిశారు. జిల్లా కలెక్టర్ మనోజ్‌ను అభినందించి తల్లిదండ్రులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగలి, శిక్షణ సహాయ కలెక్టర్లు రాధిక గుప్త, మయాంక్ సింగ్ ఉన్నారు.

# ముత్యాలగూడెంలో ఇంటింటికి తాగునీరు

**పంచాయతీ సర్పంచ్ ముందుచూపుతో తప్పిన నీటి ఎద్దటి**

**ఒక వైపు ఊరంతా పండుగ.. మరో వైపు నీటిఎద్దటి**

**(కూసుమంచి-విజయం న్యూస్)**



ఒక వైపు ఊరంతా పండుగ జరుపుకుంటున్నారు.. ఎస్సీ కాలనీలో బంగారు మైసమ్మ ఆలయ ప్రారంభం సందర్భంగా గ్రామంలో సగం ఊరు పండుగ చేసుకుంటుండా మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కల్గింది.. దీంతో గ్రామంలో నీటి ఎద్దటి రావడంతో సర్పంచ్ ముందుచూపుతో ఆ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో ప్రజలందరు సర్పంచ్ కు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామంలో దళితలు బంగారు మైసమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. బంగారు మైసమ్మ ఆలయంను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. అయితే అంత పండుగ జరుపుకుంటున్న సందర్భంలో ముత్యాలగూడెం గ్రామానికి తాగునీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులకు గురైంది. దీంతో గ్రామంలోకి నీటి సరఫరా నిలిచిపోవడంతో పండుగ వాతావరణంలో మునిగిపోయిన జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో వెంటనే స్పందించిన ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్ పంచాయతీ ట్యాంకర్ తో పాటు చేగొమ్మ గ్రామానికి చెందిన కొన్ని ట్యాంకర్లను తెప్పించి ఇంటింటికి తాగునీటిని సరఫరా చేశారు. పండుగ రోజున ఎక్కువ నీటి సౌలభ్యం అవసరం ఉండగా, ప్రతి ఇంటికి వరలలో నీటిని సరఫరా చేశారు. ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు పంచాయతీ సర్పంచ్, తమ సిబ్బంది నీటి సరఫరా చేస్తూ శభాష్ అనిపించుకున్నారు. దీంతో గ్రామస్థులు సర్పంచ్ చేసిన సహాయానికి ధన్యవాదాలు తెలిపారు.





# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- సర్పంచ్ వీరభద్రం నాయక్**

**ఏన్కూరు, జూన్ 3(విజయం న్యూస్):**

రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని టిఎల్ పేట గ్రామ సర్పంచ్ బానోతు వీరభద్రం నాయక్ అన్నారు. శనివారం గ్రామ రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీ జరిపారు. రైతే దేశానికి వెన్నుముక, వ్యవసాయం వర్ధిల్లాలి, రైతు దినోత్సవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రైతు బీమా, రైతు బంధు, ఉచిత విద్యుత్ తదితర వాటి గురించి సర్పంచ్ వివరించారు. జీలుగు, జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పాశం శ్రీనివాసరావు, కేసుపల్లి సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ సరోజినీ, ఉప సర్పంచ్ నామ వెంకయ్య, రాయల నరసింహారావు, వర్దబోయిన శ్రీను, ఎంపీఓ కృష్ణ, ఏఈఓ భవ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.



# మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**తల్లాడ జూన్ 3 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించారు. అంజనాపురం గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులను పొంగిలేటి సత్తుపల్లి అభ్యర్థి కోడూరు సుధాకర్ తో కలిసి ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలను బహుకరించారు. అనంతరం వివాహం చేసుకున్న వివిధ గ్రామాలకు చెందిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పగడాల లచ్చిరెడ్డి, గొడుగునూరు లక్ష్మీరెడ్డి, ఎర్రి నరసింహారావు, గుమ్మా రోశయ్య, గణేశుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల హామీలను తుంగలో తొక్కిందేవరు..?

**మొదటి పేజీ తరువాయి..**

,రైతులకు ఇచ్చిన హామీ మేనిఫెస్టో లో 1,00,000 రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి శనివారం వరకు కూడా రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,పంటల భీమాను అటకెక్కించి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించక రైతులను మోసం చేస్తున్నారని దుయ్యాబట్టారు. ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తుందని అందుకు నిరసిస్తూ గ్రామ రైతులతో కలిసి వారి బ్యాంకుల్లో ఋణమున్న రైతులు బ్యాంక్ వివరాలు తెలిపి గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు కె సి ఆర్ కి పోస్ట్ కార్డు ద్వారా పోస్ట్ చేయనైనది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులకు రుణామాఫీ చేస్తానని హామినివ్వడంతో పాటు దళితులకు మూడేకరాలు ఇస్తానని హామినిచ్చారని, ఆ పథకాలు ఎటుబోయాయని ప్రశ్నించారు. ఉచిత ఎరువులు ఇస్తానని హామినిచ్చిన సీఎం కేసీఆర్, ఎంత మందికి ఉచితంగా ఎరువులు ఇచ్చారని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు ఎవరు ఇబ్బంది పడకుండా కొనుగోలు చేస్తామని మాటిచ్చిన ప్రభుత్వం, రోజుల తరుబడి కల్లాలో రైతులు కండ్లలో ఒత్తులేసుకుని చూస్తున్న ఎందుకు కొనుగోలు చేయడంలేదని ప్రశ్నించారు. ఏం సాధించిందని ప్రభుత్వం రైతు సంబరాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా శేషగిరి, గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిని నాగేశ్వరావు,గోవిందరావు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు రూ.228 కోట్ల ఆర్థిక సాయం..

## ఎకరాకు రూ.10వేలు, ఖమ్మం జిల్లాలు రూ.23 కోట్లు..

## నేటి నుండి పంపిణీ చేయనున్న ప్రభుత్వం.. రైతు ఉత్సవాల్లో ప్రకటించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం, రంక్యా తండా రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నష్టపోయిన పంటలకు అర్థిక సహాయంను అందజేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో ఇటీవల కురిసిన వడగళ్ల వానలు, అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు కేంద్రం సిఫారసుల కంటే అధికంగా ఎకరాకు రూ.10వేలు చొప్పున సహాయ, పునరావాస సాయాన్ని సీఎం కేసీఆర్ ప్రకటించారని ఆయా సాయం నేటి నుండి రైతులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావంతో నష్టపోయిన రైతులకు సీఎం



కేసీఆర్ రూ.228 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం ఒక్క కేసీఅర్ కే సాధ్యమన్నారు. రఘునాథపాలెం మండలంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేసుకున్నామని పేర్కొన్నారు. రూ.20 కోట్లతో సుడా పార్క్ పక్కనే పేదల ఉచిత నాణ్యమైన విద్యకోసం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ను నిర్మిస్తున్నామని అన్నారు. మండల ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ఆసరా పెన్షన్లు, రైతు బందు, రైతు భీమా, ఉచిత విద్యుత్, రైతులకు ఎరువులు, డబుల్ బెడ్ రూం ఇల్లు, విత్తనాలు, చెరువుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ ఇలా అనేక పథకాలు విరివిగా అందించిన ఘనత మన బీఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు. ఇవన్నీ మళ్ళీ మనకు అందాలంటే మళ్ళీ కేసీఅర్ గారిని, ఇక్కడ నన్ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ వరకు అద్భుతమైన అభివృద్ది చేసుకున్నాం ఇక చేయాల్సింది రాజకీయాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, క్లస్టర్ పరిధిలోని గ్రామాల సర్పంచులు, పిఏసీఎస్ డైరెక్టర్లు, ఆత్మ, రైతుబంధు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**ఎంపీపీ నేతృత్వంలో భారీగా తరలిన పరిసర ప్రాంత రైతులు**

**మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**దశాబ్ది ఉత్సవాలలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి**

**తల్లాడ జూన్ 03 (విజయం న్యూస్):**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో భారీగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.ఎంపీపీ శ్రీనివాసరావు ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రైతు బీమా,రైతు బంధు,మిషన్ కాకతీయ తదితర మహొత్తర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం రైతు వేదికలో ఆదర్శ రైతులను శాలువాలతో సన్మానించారు.




రైతులందరూ గ్రామ ప్రజలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈకార్యక్రమంలో ఆత్మా డైరెక్టర్ కొమ్మినేని బేబీ,క్లస్టర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, బత్తుల నరసింహారావు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్ అన్నారుగూడెం, గోపాలపేట ఏఈఓలు షేక్ హసీనా, సాయిరాం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, రైతులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల శ్రీనివాసరావు, పేరసాని నరసింహారావు, రాయపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో ఘనంగా రైతు దినోత్సవం

**ఏన్కూరు. జూన్ 3 (విజయం న్యూస్)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం రైతు వేదికల్లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ లు, సమావేశాలు, సామూహిక భోజనాలు నిర్వహించారు. జన్నారం క్రాస్ రోడ్ ఏన్కూరు రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు.మండలంలోని 6 రైతు వేదికల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందజేస్తున్నపథకాలు, సబ్సిడీ ల గురించి ఏవో నరసింహారావు రైతులకు వివరించారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఆదర్శ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్పిఓ ప్రభాకర్ రావు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, తాసిల్దార్ మహమ్మద్ షా ఖాసీం, ఎంపీడీవో బయ్యారపు అశోక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, సొసైటీ సీఈవో నాగలక్ష్మి, భూక్య, లాలు నాయక్, ఆది నరసింహారావు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుమ్మ రోశయ్య

**తల్లాడ జూన్ 3 (విజయం న్యూస్)**

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మ రోషయ్య శుభకార్యంలో పాల్గొన్నారు.తల్లాడ మండలం వెంకటగిరి గ్రామంలో పదిమల నరసింహరావు-కళావతి కుమారుడు పాపారావు -త్రివేణి వివాహ వేడుకలో వైరా వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్ గుమ్మా రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# తల్లాడలో కొండూరి సుధాకర్ పరిచయ కార్యక్రమం

**తల్లాడ జూన్ 3 (విజయం న్యూస్)**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరి సుధాకర్ శనివారం తల్లాడలో పర్యటించారు. పొంగులేటి ప్రధాన అనుచరుడు మువ్వా విజయ బాబుతో కలిసి ఆయన తల్లాడలో పలువురునీ పరిచయం చేసుకున్నారు. పొంగులేటి వర్గ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మారెడ్డితోపాటు తల్లాడ మండలంలోని ఇతర గ్రామాల నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి వెంట తాము ఉంటూ ప్రజలందరికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రి నరసింహారావు, గుమ్మా రోశయ్య గోవిందు శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, షేక్ యాకుబ్ పాషా తదితర నాయకులను కలుసుకున్నారు.



# దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవం

**ములుగు/నూగురు వెంకటాపురం/జూన్ 3(విజయం న్యూస్):**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో మరికల, ఆలుబాకలోని రైతు వేదికలలో ఆర్భాటంగా జరిగాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో రైతులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. మోటార్ సైకిళ్ళు, ఎడ్ల బండ్లతో ర్యాలీ చేశారు. జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, ఎంపీపీ చెరుకూరు సతీష్ కుమార్ వ్యవసాయ రంగంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి రైతులకు వివరించారు. రైతుల సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. రైతుల సమస్యలను తొలగించేలా ఎల్లప్పుడూ ముందుంటామని హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి, తహశీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలసాని కృష్ణార్జున్ రావు, మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళను నిలదీసిన రైతులు

**రుణమాఫీ ఏది అంటూ ప్రశ్న**

**ఏం జరిగిందని పండుగ చేస్తున్నారని ఎమ్మెల్యేని ప్రశ్నించిన రైతులు**

**రైతుపై ఆగ్రహించిన ఎమ్మెల్యే..సమాధానమిస్తున్నప్పటికి వినని రైతులు**

**నియోజకవర్గ వ్యాప్తంగా రైతు విజయోత్సవ సంబురాలు**

**(కూసుమంచి/నేలకొండపల్లి-విజయం న్యూస్)**

ఎమ్మెల్యే కందాళ కు చేదు అనుభవం ఎదురైంది.. రైతు విజయోత్సవ సంబురం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేనపై రైతులు ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులకు ఏం చేశారని పండుగ చేసుకుంటున్నారని, రైతు రుణమాఫీ ఎక్కడ అమలు చేశారని, వడ్డీలు కట్టలేక చచ్చిపోతుంటే మీరు సంబరాలు చేసుకుంటారని ప్రశ్నించారు. దీంతో రైతు సంబురం కాస్త రైతుల ఆందోళనగా మారిపోయింది. ఇక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. పండుగ వాతావరణంలో కార్యక్రమాలను చేపట్టారు. ఎమ్మెల్యే హాజరైన కార్యక్రమంతో పాటు అన్ని రైతు సంబురాల కార్యక్రమాలకు నిజమైన రైతులు గైరాజరైయ్యారు. నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తప్ప రైతులు అంత పెద్దగా ఇంట్రస్ట్ చూపించినట్లు కనిపించలేదు. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21 రోజుల పాటు ఉత్సవాలను జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మొదటి రోజున జెండా అవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించిన అధికారులు, ప్రభుత్వం, రెండవ రోజు రైతు విజయోత్సవ సంబరాలను నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు పాలేరు నియోజకవర్గంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో రైతు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లో జరిగే రైతు సంబురాల్లో పాల్గొన్నారు. నేలకొండపల్లి మండలం మంగ్రాజుపల్లి



గ్రామంలో జరుగుతున్న రైతు సంబరాలలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది.ఆయన మాట్లాడుతుండగా గ్రామానికి చెందిన రైతులు కందాళ ఉపేందర్ రెడ్డిని ప్రశ్నించారు. రుణమాఫీ ఎక్కడ అమలు చేశారని, పాస్ పుస్తకాలు అందరికి ఎందుకు ఇవ్వలేదని, ఎరువులు ఉచితంగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్నలు మూలుగుతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా కనీసం రైతులపై కనికరంగా చూసే వారే కరువైయ్యారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్నలు మూలుగుతున్నాయని, కొనే నాథుడే లేడన్నారు. వర్షానికి తడిసి ముద్దవుతున్నాయని ఆరోపించారు. రైతులకు ఏం మేలు చేశారని సంబరాలు చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కొంత అసహానికి లోనై రైతుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత ఆయన సర్ధి చెప్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో గొడవ పెరిగే అవకాశం ఉందని భావించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

### కూసుమంచిలో కనిపించని రైతులు

కూసుమంచి మండల కేంద్రంలో రైతు విజయోత్సవ సంబురం కార్యక్రమం జరుగుతుండగా ఈ కార్యక్రమానికి రైతులు పెద్దగా ఇంట్రస్ట్ చూపించలేకపోయారు. కూసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం జరుగుతుండగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. కూసుమంచి మండల కేంద్రం నుంచి ఎడ్ల బండ్లపై రైతు వేదిక వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సమావేశం జరుగుండగా చాలా కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.


# రైతులకు కావాల్సింది భోజనాలు కాదు

## రుణమాఫీ, ఉచిత ఎరువులు, ధరల నియంత్రణ
## హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని

(సత్తుపల్లి-విజయంన్యూస్)



రైతులకు కావాల్సింది విందులు, భోజనాలు కాదని, పూర్తి స్థాయి రుణమాఫీ కావాలని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 54వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఈరోజు వేంసూరు మండలంలో దూళ్ళ కొత్తూరు, రాయుడుపాలెం గ్రామాల్లో జరిగిన ఈకార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టగా మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు. నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని, కేసిఆర్ పాలనలో రైతులకు కన్నీరు పెడుతున్నారని, తెలిపారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా నేడు రైతువేదికల వద్ద భోజనాలు పేరుతో కొత్త డ్రామాకి తెర తీస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రైతుల రుణాలు పూర్తిస్థాయిలో మాఫీచేసి వారిని రుణ విముక్తులను చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి, ఒకేసారి రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు, 18 ఏళ్లు పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోట సత్యనారాయణ, తుమ్మూరు లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇజ్జగాని మధు, అశోక్, ధనికొండ నాగేశ్వరరావు, యార్లగడ్డ దుర్గారావు, వంట్లా వీరరాఘవులు, ధనికొండ రమేష్, ధనికొండ కృష్ణ, రేగుల మురళి, నాగా గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారు..?

## పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



తెలంగాణ పిసిసి మరియు సీఎల్పీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన హామీ మేనిఫెస్టో లో 1,00,000 రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి, ఈరోజు వరకు కూడా రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేయడాన్ని,నిరసిస్తూ బ్యాంకుల్లో రుణమున్న రైతుల బ్యాంకు వివరములు తెలిపి గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు కేసీఆర్ గారికి పోస్టు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కొత్తపల్లి సుబ్బారావు గుండా శ%శీ%బయ్య తోట సుబ్బారావు సుంకర వెంకటేశ్వర్లు వెలిశాల నాగేశ్వరరావు బచ్చలకూరి వెంకయ్య బచ్చలకూరి ప్రసాద్, డేగల సీతారావమ్మ కనకం గురమ్మ ,బచ్చలకూరి సునీత, మారుతి సురేష్ సుంకర భూచక్రవర్తి, మార్తి చిన్న వెంకయ్య, కొరట్ల గూడెం రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు ముగిసేలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

## ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**(ఖమ్మం-విజయం న్యూస్)**

రాష్ట్ర వతరణ దశాబ్ది ఉత్సవాలు ముగిసేలోపే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విధివిధానాలను ఖరారు చేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకూ నియోజకవర్గాల వారీగా స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎక్కడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులు జరగకపోయినా... రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలితంగా ఖమ్మం జర్నలిస్టులకు 23. 2 ఎకరాల ఎన్‌ఎస్పి స్థలాన్ని కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి తదుపరి ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేలు సైతం నియోజకవర్గాల్లో స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాతుపాటి రామయ్య, జక్కంపూడి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. అంజయ్య, కె. శివారెడ్డి, ఎస్. కరుణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.